


నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

నిజామాబాద్ కామారెడ్డి

శనివారం 8 ఫిబ్రవరి 2025 4 పేజీలు






# అట్టహాసంగా నామినేషన్లు..



- పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానానికి నామినేషన్లు దాఖలు..
- డప్పు చప్పుళ్ళ మధ్య భారీగా ర్యాలీలు
- తరలి వచ్చిన అభిమానులు, అనుచరగణం

**సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి:**

కరీంనగర్, నిజామాబాద్, మెదక్, ఆదిలాబాద్ పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానానికి శుక్రవారం రోజున భారీ ఎత్తున నామినేషన్లు దాఖలయ్యాయి .శుక్రవారం మంచి రోజు కావడంతో పలువురు అభ్యర్థులు నామినేషన్ వేశారు. డప్పు చప్పుల మధ్య వందలాది మందితో ర్యాలీగా వచ్చి కలెక్టరేట్లో రిటర్నింగ్ అధికారికి నామినేషన్ పత్రాలను అందించారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థిగా డాక్టర్ ప్రసన్న హరికృష్ణ శుక్రవారం అనుచరగణం, మద్దతుదారులు, అభిమానులు, పట్టభద్రులు భారీగా వెంట తరలిరాగా నామినేషన్ ధాఖాలు చేసారు. కరీంనగర్ ఎస్సారార్ కాలేజీ నుండి ఓగ్గు డోలు నృత్యాలు, అభిమానుల నృత్యాలతో ఓపెన్‌టాప్ జీపులో కోర్టు చౌరస్తా, ఆర్ అండ్ బి గెస్ట్ హౌజ్ , తెలంగాణ చౌక్ ,ప్రతిమ మల్టీప్లెక్స్ మీదుగా కలెక్టరేట్ చేరుకుని తన నామినేషన్‌ను ధాఖాలు చేసారు. కాంగ్రెస్ ఎమ్మెల్సీ అభ్యర్థి వుట్కూరి నరేందర్ రెడ్డి కుటుంబ సభ్యులతో కలిసి ఆయన శుక్రవారం కరీంనగర్ కలెక్టరేట్‌లో నామినేషన్ దాఖలు చేశారు. ఫిబ్రవరి 10వ తేదీన రెండో సెట్ నామినేషన్ దాఖలు చేయనున్నానరని తెలిపారు. భారీ ఎత్తున ర్యాలీ చేపట్టబోతున్నామని చెప్పారు. నరేందర్ రెడ్డితోపాటు ఆయన కుటుంబీకులు, సన్నిహితులు పాల్గొన్నారు. పట్ట భద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థిగా లక్ష్ స్కూల్స్ అధినేత ముస్తాక్ అలీ అభిమానులతో ర్యాలీగా వచ్చి నామినేషన్ దాఖలు చేశారు. బిజెపి అభ్యర్థి అంజిరెడ్డి పార్టీ నాయకులతో వచ్చి రిటర్నింగ్ అధికారికి నామినేషన్ పత్రలు అందజేశారు. మాజీ మేయర్ రవీందర్ సింగ్ పట్టభద్రుల స్థానానికి నామినేషన్ వేశారు .అదేవిధంగా నిజామాబాద్, మెదక్, ఆదిలాబాద్ జిల్లాల నుండి పలువురు అభ్యర్థులు నామినేషన్లను దాఖలు చేశారు.





## ఈవీఎం గోడౌన్ ను సందర్శించిన జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్

**సూర్య కామారెడ్డి ప్రతినిధి**

కామారెడ్డి జిల్లా కేంద్రంలోని ఈవీఎం గోడౌన్ ను జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ శుక్రవారం సందర్శించారు. సాధారణ పరిశీలనలో భాగంగా ఈవీఎం గోదాం ను సందర్శన చేసారు. ఈవీఎం గోడౌన్ కు వేసిన సీళ్లను పరిశీలించి, గోదాములో భద్రపరచిన బ్యాలెట్ యూనిట్లు, కంట్రోల్ (మిగతా 2లో)



## బీసీలకు అన్యాయం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కూల్చడం ఖాయం

### - అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ

**సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి**

బీసీలకు అన్యాయం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కూల్చడం ఖాయం అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ అన్నారు.భారతీయ జనతా పార్టీ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన పత్రిక సమావేశంలో అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ మాట్లాడుతు... తెలంగాణ ప్రభుత్వం కులగణన గొప్పగా చేసాము, మా అంత గొప్ప పార్టీ,గొప్ప నాయకులు దేశంలో ఎవరు లేరన్నట్టు అసెంబ్లీ లో తీర్మానం పెడుతున్నాం అని బీసీ వర్గం ప్రజలను మోసం చేసే కుట్ర అసెంబ్లీలో జరిగిందన్నారు. రాబోయే స్థానిక ఎన్నికల్లో బీసీ సోదరి, సోదరిమనుల ఓట్ల కోసం కాంగ్రెస్ చేసిన పెద్ద డ్రామా అని గత ప్రభుత్వం లెక్కల ప్రకారం 1.85 కోట్ల పైగ అంటే 51% ఉంటే ఇప్పుడు కాంగ్రెస్ లెక్కల ప్రకారం 1.65 కోట్లు అంటే 46.25% నిర్ణయించిందని మరి దాదాపు 21 లక్షల బీసీలు ఏమైనారు అని ప్రశ్నించారు 10 ఏళ్ల నుండి బీసీలు ఏమైనా అంతరించి పోతున్న వర్గంగా ప్రభుత్వం భావిస్తుందా ప్రశ్నించారు.దీని వల్ల లక్షల బీసీ కుటుంబాలు తమ రిజర్వేషన్ కోల్పోయే ప్రమాదం ఉందన్నారు. అసలు ఈ బీసీ కులగనన పేరుతో కాంగ్రెస్ ఒక పెద్ద కుట్ర చేయబోతుందని అది అందరు గమనించాలన్నారు 10. 8% బీసీ ముస్లిం అని వారిని బీసీలో కలిపే కుట్రకు కాంగ్రెస్ (మిగతా 2లో)




## పోలింగ్ కేంద్రాలలో వసతులను పరిశీలించిన కలెక్టర్

### - పాఠశాలల్లో మధ్యాహ్న భోజనం తనిఖీ

**సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి**

నిజామాబాద్, కరీంనగర్, ఆదిలాబాద్, మెదక్ ఉమ్మడి జిల్లాలతో కూడిన శాసన మండలి ఉపాధ్యాయ, పట్టభద్రుల నియోజకవర్గ ఎన్నికలను పురస్కరించుకుని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు శుక్రవారం (మిగతా 2లో)





# పోలింగ్ కేంద్రాలలో వసతులను పరిశీలించిన కలెక్టర్

(మొదటి పేజీ తరువాయి)

పలు పోలింగ్ కేంద్రాలను సందర్శించారు. ఆర్మూర్, బాల్కొండ అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలోని భీంగల్, వేల్పూర్, పెర్కిట్ ప్రభుత్వ పాఠశాలల్లో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాలను కలెక్టర్ పరిశీలించారు. పోలింగ్ స్టేషన్లలో అందుబాటులో ఉన్న వసతులను తనిఖీ చేశారు. ర్యాంప్, టాయిలెట్స్, విద్యుత్ సరఫరా, నీటి వసతి ఇత్యాది సదుపాయాలను పరిశీలించారు. ప్రతిపాదిత పోలింగ్ కేంద్రాల వద్ద ఎన్నికల సంఘం మార్గదర్శకాలకు అనుగుణంగా అన్ని సదుపాయాలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఎలాంటి అవాంతరాలు లేకుండా సాఫీగా పోలింగ్ ప్రక్రియ జరిగేలా కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలన్నారు. ఓటర్ల సంఖ్యకు అనుగుణంగా పట్టభద్రులు, ఉపాధ్యాయ నియోజకవర్గాలకు వేర్వేరుగా ఎంపిక చేసిన పోలింగ్ స్టేషన్లలో లోటుపాట్లు లేకుండా అన్ని సదుపాయాలు సక్రమంగా ఉన్నాయా లేదా అని పక్కాగా నిర్ధారణ చేసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఆయా పాఠశాలల్లో మధ్యాహ్న భోజనము నాణ్యతను తనిఖీ చేశారు. విద్యార్థినీ విద్యార్థుల కోసం వండిన అన్నం, కూరలతో పాటు పాఠశాలలకు కేటాయించిన బియ్యం నిల్వలు, కూరగాయలు, ఇతర సరుకులను పరిశీలించారు. భీంగల్ మైనారిటీ రెసిడెన్షియల్ బాలుర పాఠశాలలో విద్యార్థులకు పంపిణీ చేసిన దుప్పట్లు, కాస్మొటిక్ కిట్ లను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. జిల్లాలోని ఇతర సంక్షేమ వసతి గృహాల విద్యార్థులకు కూడా వీటి పంపిణీ జరిగిందా అని ఆరా తీశారు. పలు తరగతి గదులకు వెళ్లి బోధనా తీరును పరిశీలించిన కలెక్టర్, బాలబాలికలకు పలు ప్రశ్నలు అడిగి వారి అభ్యసన సామర్థ్యాన్ని పరీక్షించారు. వార్షిక పరీక్షలు సమీపించినందున సకాలంలో సిలబస్ పూర్తయ్యేలా ప్రణాళికాబద్ధంగా బోధన చేయాలని ఉపాధ్యాయులకు సూచించారు. పదవ తరగతిలో అత్యుత్తమ గ్రేడ్ పాయింట్లతో విద్యార్థులందరూ ఉత్తీర్ణత సాధించేలా వారిని అన్ని విధాలుగా సన్నద్ధం చేయాలని అన్నారు. కలెక్టర్ వెంట ఆర్మూర్ ఆర్డీఓ రాజాగౌడ్, స్థానిక అధికారులు ఉన్నారు.

# బీసీలకు అన్యాయం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కూల్చడం ఖాయం

(మొదటి పేజీ తరువాయి)

పునుకుందన్నారు. కాంగ్రెస్ నాయకులు బీసీ బిడ్డలకు ఈవిధంగా అన్యాయం చేస్తా అంటే చూస్తూ ఊరుకోమని హెచ్చరిస్తున్న. హిందూ బీసీలు, ముస్లిం బీసీలు అనేది ఉంటుందా ?ముఖ్యమంత్రి రేవంత్ %ది% మంత్రివర్గం మతిలేని చేష్టలు చేస్తూ తెలంగాణ బిడ్డలను మోసం చేస్తున్నారు కాంగ్రెస్ ప్రభుత్వం బీసీ తీర్మానం చేసిన కేంద్రం అమోదించాలి అంటే అడ్డమైన తీర్మానాలు చేసి కేంద్రానికి పంపితే కేంద్రం ఎందుకు అమోదిస్తుందని ప్రశ్నించారు. బీసీలకు స్థానిక ఎన్నికల్లో 42% రిజర్వేషన్ అమలు చేయాలి దానికి మేము వ్యతిరేకం కాదని కానీ బీసీ కులగనన పేరుతో మైనారిటీ వర్గాన్ని బీసీలో కలిపే కుట్ర చేసినట్లు మాకు అనుమానం వస్తుందని ముందు ప్రభుత్వం దానికి స్పష్టం చేయాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన కులగనన ఓ తప్పుల తడక అనడానికి ఆ పార్టీ ఎమ్మెల్సీ ఆ రిపోర్ట్ ను తగలబెట్టడమే అందుకు నిదర్శనం అన్నారు, తూ తూ మంత్రాంగ నిర్వహించిన సర్వే కాకుండా నిజమైన బీసీల లెక్కలు తేల్చాలని డిమాండ్ చేసారు. కాంగ్రెస్ కు బీసీ బిడ్డల పైన నిజంగా చిత్త శుద్ధి ఉంటే మంత్రి వర్గంలో బీసీలకు ఎందుకు సమూచిత న్యాయం కల్పించలేక పోతున్నారో సమాధానం చెప్పాలన్నారు. కామారెడ్డి బీసీ డిక్లరేషన్ హామీలు ఏమైనాయి అవి ఏ గంగలో కలిపారో కాంగ్రెస్ ప్రభుత్వం సమాధానం చెప్పాలని డిమాండ్ చేసారు. కాంగ్రెస్ ప్రభుత్వం కేవలం రిజర్వేషన్ అంశంతో రాజకీయ లబ్ది పొందే ప్రయత్నం చేస్తున్నారు తప్ప నిజంగా చిత్తశుద్ధి అంతే బీసీలకు ఇచ్చిన హామీలు అన్ని అమలుచేసి ప్రజాశేత్రంలో ఓట్లు అడగాలని డిమాండ్ చేసారు. బీసీలకు ఇచ్చిన ప్రతి హామీ నెరవేర్చకుంటే రేవంత్ సర్కార్ ను బీసీ బిడ్డలు కూల్చడం ఖాయం అని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

# త్రాగునీటి సమస్య పరిష్కరించాలని వినతి

**సూర్య- ఖిక్కనూర్**

మండల కేంద్రంలోని శ్రీరామ్ నగర్ కాలనీలో నెలకొన్న తాగునీటి సమస్యను పరిష్కరించాలని కోరుతూ శుక్రవారం సమాచార హక్కు చట్ట ప్రతినిధి గంగల రవీందర్ పంచాయతీ కార్యదర్శి మహేష్ గౌడ్ కు వినతి పత్రం సమర్పించారు. కాలనీలో గత కొంతకాలంగా తీవ్ర నీటి ఎద్దడి నెలకొందని, ప్రస్తుతం వేసవికాలం ప్రారంభమైనందున కాలనీ ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, వెంటనే నీటి సమస్యను తీర్చాలని వినతిపత్రంలో పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో నాగరాజు ఉన్నారు.



## స్థానిక సంస్థల ఎన్నికల్లో సిపిఎం పార్టీని ఆదరించండి

**- సిపిఎం జిల్లా కార్యదర్శి కే చంద్రశేఖర్**

**సూర్య కామారెడ్డి**




జిల్లా కేంద్రంలోని స్థానిక సిపిఎం జిల్లా కార్యాలయంలో శుక్రవారం రోజునజిల్లా ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించడం జరిగిం ది. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి కే చంద్రశేఖర్ మాట్లాడుతూ రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు) సిపిఎం పార్టీని ప్రజలు ఆదరించి పోటీ చేసే అన్ని స్థానాల్లో గెలిపించాలని కోరారు. అదేవిధంగా జిల్లావ్యాప్తంగా అవకాశం ఉన్నచోట్ల సర్పంచ్ స్థానాల్లో, ఎంపీటీసీ, జడ్పిటిసి స్థానాల్లో సిపిఎం పోటీ ఉంటుందని ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడే సిపిఎం ను ప్రజలు గెలిపించాలని పిలుపునిచ్చారు. ఈ జిల్లాలో పేద, మధ్యతరగతి ప్రజలకు , కార్మికులకు, రైతు కూలీలకు రైతులకు భూమి పట్టాలు ఇవ్వాలని, ఇళ్ల స్థలాలు ఇవ్వాలని, డబుల్ బెడ్ రూమ్ ఇల్లు కట్టించాలని , పోడు భూములకు హక్కు పత్రాలు ఇవ్వాలని, విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలని అదేవిధంగా యువతకు ఉపాధి కల్పించాలని అనేక సమస్యలపై సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో పోరాటాలు నిర్వహించామని గుర్తు చేశారు. కావున స్థానిక సంస్థల ఎన్నికల్లో సిపిఎం ని గెలిపించాల్సిన అవసరం పేద మధ్యతరగతి ప్రజానీకానికి, కార్మిక వర్గానికి, రైతాంగానికి ఉన్నదని అన్నారు. రాను ఎన్నికల్లో పోటీ చేసే స్థానాల్లో సిపిఎం పార్టీని గెలిపించడానికి కార్యకర్తలు సైతం గెలుపే లక్ష్యంగా పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మోతిరాం నాయక్ , కొత్త నరసింహులు జిల్లా కమిటీ సభ్యులు ముదం అరుణ్ మాజీ మున్సిపల్ కౌన్సిలర్ రేణుక తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు తాగునీటి ఎద్దడి కీ సమస్యకు పరిష్కారం

**సూర్య కామారెడ్డి**

కామారెడ్డి జిల్లా కలెక్టర్ఆశీష్ సంగ్వాన్ ఆదేశాల మేరకు రామారెడ్డి మండల పోసానిపేట గ్రామపంచ యతీ కీ రామారెడ్డి మండల ఎంపీడీవో తిరుపతి రెడ్డి పర్యటించారు. అనంతరం గ్రామపంచాయతీ సెక్రటరీ నరేష్ పోసానిపేట గ్రామ మాజీ సర్పంచ్ గీరెడ్డి మహేందర్ రెడ్డి, నాయిని శ్రీనివాస్ రెడ్డి, గోగురు రాజిరెడ్డి కారోబార్ శంకర్ పోసానిపేట గ్రామంలో నీటి ఎద్దడి ఉందని తెలుసుకొని ఎంపీడీవో తిరుపతి రెడ్డి పోసానిపేట నీటీ ఎద్దడి పై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ కలెక్టర్ ఆదేశాలతో తక్షణమే మంచినీటి సరఫరాకు ఏర్పాట్లు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మిషన్ భగీరథ సూపర్వైజర్ స్వామి, పాల్గొన్నవారు . పోసానిపేట గ్రామపంచాయతీ బోర్ బావిలో నీరు లేకపోవడం వలన గ్రామంలో ఇతర రైతుల వద్ద నుండి బోరు బావులు తీసుకొని గ్రామపంచాయతీ పరిధిలో ట్యాంకులకు సప్లై చేయాలని గ్రామపంచాయతీ తీర్మానం చేశారు. సమావేశంలో గ్రామ అభివృద్ధి కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.





## పోలీస్ క్రీడాకారులు రెట్టింపు ఉత్సాహంతో పని చేయాలి

**- జిల్లా ఎస్పీ సింధు శర్మ ఐపిఎస్**

**సూర్య కామారెడ్డి**

మూడవ తెలంగాణ పోలీస్ క్రీడాకారుల పోటీలుకరీంనగర్లో జనవరి 28 నుండి ఫిబ్రవరి 1 వరకు జరిగిన 3వ తెలంగాణ పోలీస్ గేమ్స్ అండ్ స్పోర్ట్స్ మీట్-2025 క్రీడల్లో జిల్లాకు చెందిన క్రీడాకారులు 02 బంగారు పతకాలు, 05 -రజత మరియు 03-కాంస్యం పతకం సాధించారు. ఈ సందర్భంగా పతకాలు సాధించిన పోలీస్ క్రీడాకారులు శుక్రవారం రోజునజిల్లా ఎస్పీ సింధు శర్మ జిల్లా ఎస్పీ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ జిల్లా, జోనల్ స్థాయిలో ఉత్తమ ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయిలో పతకాలు సాధించినందుకు ముందుగా క్రీడాకారులకు అభినందనలు తెలియజేసి బహుమతులు అందజేశారు. పోలీసులుఇదే స్ఫూర్తిని కనబరుస్తూ రాబోయే రోజుల్లో జాతీయస్థాయిలో రాణించి జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. పథకాలు సాధించిన వారిలో టేబుల్ టెన్నిస్ లో తిరుపతి బంగారు పతకాన్ని సాధించగా వెయిట్ లిఫ్టింగ్ లో బాలరాజు కు అంకుష్ సరి చంద్ రాజేష్ లకు సిల్వర్ మెడల్ అలాగే ప్రవీణ్ ప్రభు రాజేష్ లకు కూడా మెరిట్ సర్టిఫికెట్లు అందజేశారు ఈ సందర్భంగా వారిని జిల్లా ఎస్పీ సింధు శర్మ అభినందించారు.

ఈ కార్యక్రమంలో ఏఆర్ డిఎస్పి యాకూబ్ రెడ్డి, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ తిరుపయ్య, రిజర్వ్ ఇన్స్పెక్టర్ లు సంతోష్ కుమార్, నవీన్ కుమార్, కృష్ణ పతకాలు సాధించిన క్రీడాకారులు, తదితరులు పాల్గొన్నారు.



## పాలకవర్గ సమావేశంలో పలు తీర్మానాలు

**సూర్య- నవీపేట్**

మండలంలో గల ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం బినోల పాలకవర్గ సమావేశం మగ్గరి హన్మండ్లు అధ్యక్షతన శుక్రవారం నిర్వహించారు. ఈ సమావేశంలో అర్హత కలిగిన రైతులకు సభ్యత్వం కల్పించుట, నాడాపూర్ లో ఎరువుల గిడ్డంగిని నిర్మించుట, అర్హులై ఉండి సాంకేతిక కారణాల వల్ల రుణమాఫీ కాకపోవడానికి కారణమై రైతులకు నష్టం కలిగించిన ఇంటలెక్ట్ సాఫ్ట్వేర్ కంపెనీ పై రైతుల పక్షాన న్యాయపోరాటం చేయుటకు తీర్మానలు చేయడం జరిగింది. అనంతరం సంఘం యొక్క ఆర్థిక లావాదేవీలు, జమ ఖర్చులు, లాభనష్టాల ఖాతా చదివి వినిపించడమైనది. ఈ సందర్భంగా అధ్యక్షులు మగ్గరి హన్మండ్లు మాట్లాడుతూ.. సంఘంలో నూతన సభ్యులుగా చేరదలుచుకున్న రైతులు పట్టాదార్ పాసుబుక్ కలిగి ఉండి 1000 రూపాయల సభ్యత రుసుము చెల్లించి సభ్యత్వం పొందగలరని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు ఖజా ఆశముద్దీన్, పాలకవర్గ సభ్యులు విజయ్, అంజాగౌడ్, పుల్ల గంగాధర్, బాల్ చందర్, లక్ష్మి, రమణారావు, నవీన్ రావు, సంపూర్ణ, గంగాధర్, సీఈఓ రమేష్ పాల్గొన్నారు.

## ఈవీఎం గోడౌన్ ను సందర్శించిన జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్

(మొదటి పేజీ తరువాయి)

యూనిట్లు, వివి.ప్యాట్లు, ఇతర ఎన్నికల సామాగ్రిని భద్రపరిచిన తీరును సి.సి.టివి ద్వారా తనిఖీ చేశారు. ఈవీఎం గోడౌన్ వద్ద పోలీసు బందోబస్తు తీరును పరిశీలించారు. కలెక్టర్ వెంట అదనపు కలెక్టర్ (రెవిన్యూ) వి.విక్టర్, కామారెడ్డి తహసీల్దార్ జనార్ధన్ ,ఎన్నికల విభాగం పర్యవేక్షకులు సరళ, నాయబ్ తహసీల్దార్ అనీల్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఒక రోజు కార్యశాల

**సూర్య కామారెడ్డి**

కామారెడ్డి జిల్లా కేంద్రంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల, కామారెడ్డి లో డిపార్ట్మెంట్ ఆఫ్ కామర్స్ ఆధ్వర్యంలో 'GST రూల్స్ ను తెలంగాణ రాష్ట్రంలో అమలు చేయటం ద్వారా ఆర్థిక వ్యవస్థ పై GST ప్రభావం' అనే అంశంపై ఒక రోజు కార్యశాల నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కె. విజయ్ కుమార్ మాట్లాడుతూ కళాశాల విద్యార్థులు పోటీ ప్రపంచంలో ధీటుగా రాణించేందుకు వినూత్న పద్ధతిలో బోధనా తరగతులు నిర్వహిస్తున్నట్లు దీనిలో భాగంగానే సెమినార్లు,







వర్క్ షాప్ లు జ్ఞానసమపార్జన కు విద్యార్థులకు ఎంతగానో దోహదపడతాయని తెలిపారు. ఈ కార్యక్రమానికి రిసోర్స్ పర్సన్ వ్యవహరించినటువంటి ప్రొఫెసర్ కస్తూరి శ్రీనివాస్ డైరెక్టర్ రీసర్చ్ సెంటర్,బేగంపేట్, హైదరాబాద్ విద్యార్థులకు ఇన్కమ్ టాక్స్, GST ప్రాధాన్యతులను రెండు సెషన్స్ గా విభజించి విద్యార్థుల యొక్క ఇంటరాక్షన్ తో వివరనాత్మకంగా విశదీకరించారు. కళాశాల వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ కే. కిష్టయ్య మాట్లాడుతూ యూనివర్సిటీ స్థాయిలోనే నిర్వహించే ఇలాంటి వర్క్ షాప్లు కళాశాలలో నిర్వహించటం కళాశాల ప్రమాణాలకు గీటురాయిగా నిలుస్తాయని విద్యార్థులు ఈ వర్క్ షాప్ ద్వారా భవిష్యత్తు నిర్మాణానికి అన్వయించుకోవాలని కోరినారు. కామర్స్ విభాగ అధిపతి అంకం జయప్రకాష్ మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర, ప్రభుత్వాల ఆర్థిక వ్యవస్థను పటిష్ఠం చేసే పన్ను విధానం జీఎస్టీ అని తెలిపారు. తదానంతరం ముఖ్యఅతిథిగా, రిసెర్స్ పర్సన్ గా హాజరైన ప్రొఫెసర్ కస్తూరి శ్రీనివాస్ ను శాలువా, మెమొంటతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల అకాడమిక్ సమన్వయకర్త డాక్టర్. విశ్వప్రసాద్, హిందీ ఉపన్యాసకులు డాక్టర్ జి. శ్రీనివాసరావు, అధ్యాపకులు ఎస్. కవిత, ఎం. విజయ్ కుమార్, తబస్సుమ్, ఎస్. సత్య శ్రీ,, పి. మీరాబాయి తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సై చేతుల మీదుగా క్యాలెండర్ ఆవిష్కరణ

**సూర్య- నవీపేట్**




మండల కేంద్రంలో గల పోలీస్ స్టేషన్లో ఎస్సై వినయ్ కుమార్ చేతుల మీదుగా సోషల్ జస్టిస్ ఫర్ వరల్డ్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ ఆర్గనైజేషన్ యొక్క నూతన సంవత్సర క్యాలెండర్ను శుక్రవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎస్సై వినయ్ కుమార్ మాట్లాడుతూ.. సోషల్ జస్టిస్ ఫర్ వరల్డ్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ ఆర్గనైజేషన్ ప్రతినిధులు చేస్తున్న సేవా కార్యక్రమాలు చాలా అభి నందనీయమని పోలీసుల సహాయ సహకారం ఎల్లవేళలా ఉంటుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉత్తర తెలంగాణ రాష్ట్ర చైర్మన్ డాక్టర్ సాప పండరి, మండల చైర్మన్ డి రాకేష్, మండల అధ్యక్షులు అంగడి దేవేందర్, నర్సారెడ్డి, హెడ్ కానిస్టేబుల్ నరసయ్య తదితరులు పాల్గొన్నారు.

## సిబ్బంది ఆస్తి పన్ను వసూల్ చేయాలి

**సూర్య - మోపాల్**

నిజామాబాదు నగర పాలక సంస్థ పెండింగ్ లో ఉన్న ఆస్తి పన్ను సకాలంలో వసూల్ చేయాలని నిర్లక్ష్యం వహిస్తే చర్యలు వుంటాయని మున్సిపల్ కమిషనర్ దిలీప్ కుమార్ తెలిపారు. దీనిపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో రెవెన్యూ ఇన్ స్పెక్టర్, బిల్ కలెక్టర్, వార్డు అధికారులు పాల్గొన్నారు.

## పార్లమెంట్ భవనాన్ని సందర్శించిన మాజీ ఎంపీటీసీ ఆరే

**సూర్య, భీమ్గల్**



భీమ్గల్ మండలం మెండోరా గ్రామం మాజీ ఎంపీటీసీ ఆరే రవీందర్,బీజేపీ సీనియర్ కార్యకర్తలతో కలిసి ఢిల్లీ ఎన్నికల ప్రచారంలో ఏడి టీమ్ ఆధ్వర్యంలో పాల్గొన్నారు. ఢిల్లీ ఎన్నికల ప్రచా రంలో భాగంగా గత 15 రోజుల నుంచి ఢిల్లీకి వెళ్లి ప్రచారం చేస్తున్న నాయకులు అందరితో కలిసి నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అరవింద్ పార్లమెంటు భవనంలో లైవ్ పార్లమెంట్ సెషన్నీ వారికి చూపించారు. పార్లమెంటు భవనం చుట్టూ కలియతిరిగి అక్కడ ఉన్న స్థానిక కేంద్ర మంత్రులు పీయూష్ గోయల్,భూపెందర్ యాదవ్, రామ్మోహన్ నాయుడు లను ఏడి టీమ్ సభ్యులకు పరిచయం చేశారు. పార్లమెంట్ భవనం చూపి స్తూ పార్లమెంటులో జరిగే సమావేశాల గురించి సభ్యులకు వివరిస్తూ సమావేశాలను చూపించడం జరిగిందని మాజి ఎంపిటిసి ఆరె రవీందర్ తెలిపారు.

## రోడ్డు ప్రమాదాల నివారణకు చర్యలు

**- ఏ. ఎస్. పి**


**సూర్య- బిక్కనూర్**



రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రత్యేక చర్యలు తీసుకున్నట్లు అడిషనల్ ఎస్పీ చైతన్య రెడ్డి చెప్పారు. శుక్రవారం మండలంలోని 44వ జాతీయ రహదారిపై రోడ్డు ప్రమాదాలకు ఆస్కారం ఉన్న ప్రదేశాలను పోలీసులతో కలిసి ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా ఏఎస్పీ మాట్లాడుతూ జాతీయ రహదారిపై దాబాల వద్ద వాహనాల పార్కింగ్ లేకుండా చూసుకోవాలని, రోడ్డుపై వాహనాలను నిల్పకుండా చూడాలని సూచించారు. రోడ్డు ప్రమాదాల నివారణకు పకడ్బందీ చర్యలు చేపట్టాలని పోలీస్ సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో సీఐ సంపత్ కుమార్, ఎస్సై ఆంజనేయులు, పోలీస్ సిబ్బంది, నేషనల్ హైవే అథారిటీ అధికారులు ఉన్నారు.

## వధూవరులను ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యేలు

**సూర్య,లింగంపేట్**



లింగంపేట్ మండలంలోని నల్లమడుగు పెద్ద తండాలో వివాహ వేడుకల్లో మాజీ ఎమ్మెల్యేలు బాజి రెడ్డి గోవర్ధన్, జాజాల సురేందర్లు పాల్గొన్నారు. శుక్రవారం నల్లమడుగు పెద్ద తండాకు చెందిన రాథోడ్ బీజన్ బాయి,దశరథ్ కుమార్తె జ్యోతి వివాహ వేడుకల్లో పాల్గొని వధూవరులు జ్యోతి,మహేష్ కుమార్ లను ఆశీర్వదించారు. వీరి వెంట మండల బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు దివిటి రమేష్,తాండ సర్పంచ్ రవీందర్ నాయక్,బిఆర్ఎస్ నాయకులు గన్ను నాయక్, ఈశ్వర్, లక్ష్మణ్,రూప్ సింగ్,తాండ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## దుర్గామాత, సేవాలాల్ మహారాజ్ విగ్రహ ప్రతిష్టాపన

**సూర్య రెంజల్**





మండలంలోని కిసాన్ తాండలో దుర్గామాత,గురు సేవాలాల్ మహారాజ్ విగ్రహా ప్రతిష్టాపన మహొత్సవం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. శుక్రవారం రోజున నూతన వస్త్రాలందరించి ఆలయం వద్దకు ఊరేగింపుగా తరలి వెళ్లి, మహిళలు మంగళహారతులతో తరలివచ్చి భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు చేపట్టారు. వేద పండితులు,మంత్రోచ్చారణాల మధ్య విగ్రహ ప్రతిష్టాపనవ్వాస్తావాన్ని చేపట్టారు. పుణ్యహవచనం,గణపతి ఆరాధన ఋత్విక వర్ణం,అగ్ని ప్రతిష్ట ధ్వజ తోరణ పూజా, మహాకుంభ స్థాపన మండప పూజా,భజన కార్యక్రమాలు నిర్వహించారు. మందిరం ఆవరణలో పూజలు నిర్వహించి బోగ్ భంఢార్ నిర్వహించారు. పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమం చేపట్టగా భక్తులు అన్న ప్రసాదాన్ని స్వీకరించారు. వీరన్నగుట్ట తాండ,దండిగుట్ట, కిసాన్ తండా గ్రామాలలోని ప్రజలు పెద్ద ఎత్తున తరలివచ్చారు. ఈ కార్యక్రమంలో విజయ్,పీర్ సింగ్,దన్ సింగ్,నరేష్,గోపి, శంకర్,లాలు,పవన్,శ్రీనివాస్, ఫుల్ సింగ్,వీరన్నగుట్ట మాజీ సర్పంచులు బన్సీనాయక్, జాదవ్ గణేష్ మహిళలు, ప్రజలు పాల్గొన్నారు.

## తాగునీటి ఇబ్బందులు లేకుండా చర్యలు

**- ఎంపీడీవో నరేష్**

**సూర్య, లింగంపేట్**



లింగంపేట్ మండలంలోని వివిధ గ్రామాల్లో త్రాగునీటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోనున్నట్లు ఎంపీడీవో నరేష్ తెలిపారు. ఆయన శుక్రవారం లింగంపేట్ మండలంలోని సూరాయిపల్లి, జగదాంబ తండా,పోతాయిపల్లి, కోమటిపల్లి,రాంపల్లి, రాంపల్లి స్కూల్ తండా గ్రామా ల్లో ఆర్డబ్ల్యూఎస్, మిషన్ భగీరథ అధికారులతో కలిసి పర్యవేక్షించారు. ఎక్కడెక్కడ నీటి ఎద్దడి ఉన్న ప్రాంతాలను గుర్తించి నీటి ఎద్దడి లేకుండా సమస్యలు పరిష్కరిస్తామని పేర్కొన్నారు. వీరి వెంట ఎంపీఓ మలహరి, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ రజనీకాంత్,మిషన్ భగీరథ గ్రిడ్ విష్ణు,వివిధ గ్రామాల్లో పంచాయతీ కార్యదర్శులు పంచాయతీ సిబ్బంది ఉన్నారు.

## సైబర్ నేరాల గూర్చి ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలి

**సూర్య, నాగిరెడ్డి పేట్**




సైబర్ నేరాల గురించి ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని, సైబర్ నేరాల బారిన పడకూడదని షీ టీం కానిస్టేబుల్ శ్రీనివాస్ కోరారు. శుక్రవారం మండల కేంద్రం గోపాల్ పేట్లో షీటీం ఆధ్వర్యంలో సైబర్ నేరాల పైన ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం సెల్ ఫోన్ లో వాడకం అధికమైనందున సైబర్ నేరాలు అధికమవుతున్నాయని, సైబర్ నేరగాళ్లు అమాయక ప్రజలను ఆసరా చేసుకొని వారిని మోసగిస్తున్నారని తెలిపారు. మహిళల రక్షణ కోసమే ప్రభుత్వం ప్రత్యేకంగా షీటీం లను ఏర్పాటు చేసిందని తెలిపారు. మహిళలపై ఎవరైనా అసభ్యంగా ప్రవర్తిస్తే వెంటనే షీ టీంకు సమాచారం అందించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజలు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు సరిపడా ఎరువులు

**- జిల్లా వ్యవసాయ అధికారి**

**సూర్య- బిక్కనూర్**



రైతులకు అవసరమైన ఎరువులు సిద్ధంగా ఉన్నాయని జిల్లా వ్యవసాయ అధికారి తిరుమల ప్రసాద్ చెప్పారు. శుక్రవారం మండలంలోని పెద్దమల్లారెడ్డి సింగిల్ విండో సొసైటీని జిల్లా వ్యవసాయ అధికారి సందర్శించారు. ఈ సందర్భంగా సొసైటీ గోదాంలో ఉన్న ఎరువుల స్టాకు వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రైతులకు సరిపడా ఎరువులు, సిద్ధంగా ఉన్నాయని రైతులు ఎవరు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఏ డి ఏ అపర్ణ, సింగిల్ విండో సొసైటీ చైర్మన్ బాలాగోని రాజా గౌడ్, సొసైటీ సీఈఓ మోహన్ గౌడ్, సిబ్బంది పాల్గొన్నారు.

## వదలపర్తి గ్రామంలో ప్రాజెక్టులోకి రోడ్డు స్థలం కేటాయింపు

**సూర్య, నాగిరెడ్డిపేట్**



మండలంలోని వదలపర్తి గ్రామంలో పోచారం ప్రాజెక్టు శిఖం భూములలో పశువులు మేతకు వెళ్లడానికి, పాత హనుమాన్ ఆలయం వద్దకు గ్రామస్తులు వెళ్లడానికి రోడ్డు ఏర్పాటు కోసం స్థలాన్ని గుర్తించినట్టు రెవెన్యూ గిర్దావర్ మహమ్మద్ తెలిపారు. వదలపర్తి గ్రామస్తులు తమ గ్రామంలోని పాత వదలపర్తి గ్రామ హనుమాన్ ఆలయం వద్దకు వెళ్లడానికి, పోచారం ప్రాజెక్టు శిఖం భూములలో పశువులు మేతకు వెళ్లడానికి సరైన దారి లేకపోవడంతో గ్రామస్తులు తాసిల్దార్ కు రోడ్డుకు స్థలం కేటాయించాలని గత కొన్ని రోజుల క్రితం వినతి పత్రం అందజేశారు. దీంతో తాసిల్దార్ ఆదేశాల మేరకు వదలపర్తి గ్రామంలో గ్రామస్తుల సమక్షంలో రెవెన్యూ సర్వేయర్తో రోడ్డు కోసం పాత రహదారికి ఇరువైపులా ఉన్న భూములను సర్వే చేయించి స్థలాన్ని కేటాయించినట్లు ఆర్ ఐ మహమ్మద్ తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి అజీముద్దీన్, పోలీస్ కానిస్టేబుల్ చంద్రయ్య, గ్రామస్తులు ఉన్నారు.

## శనివారం విద్యుత్ సరఫరాలో అంతరాయం

**సూర్య - మోపాల్**

నిజామాబాదు నగరంలో ని పాలు ప్రాంతాల్లో శనివారం విద్యుత్ సరఫరాలో అంతరాయము ఉంటుందని టూ టౌన్ ఏ డి. ప్రసాద్ రెడ్డి తెలిపారు. సుభాష్ నగర్లోని 33/11kv. సబ్ స్టేషన్ లో నెల వారి నిర్వహణ నేపత్యములో ఉదయం 9నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు పేర్కొన్నారు. వినియోగదారులు సహకరించగలరని కోరారు.

# టిఎస్ఏ ( తెలుగు ఆస్ట్రేలియా అసోసియేషన్) నుంచి పడిగెల రాజేశ్వర్ రావుకు ఘన సన్మానం

**సూర్య కామారెడ్డి టౌన్**

కామారెడ్డి జిల్లాకు సంబంధించిన మాజీ జెడ్పిటిసి మాజీ పత్రిక ప్రతినిధి రాజేశ్వరరావుకు ఆస్ట్రేలియాలో ఘనంగా సన్మానం చేశారు. సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో టిఎస్ఏ సంస్థ ఫిబ్రవరి 7, 2025న భారత దేశానికి తిరిగి వెళ్లే పడిగెల రాజేశ్వర్ రావుకు సన్మానం చేసింది. అతని అప్రమత్త సేవలకు, విశిష్ట సేవలకు గుర్తుగా టిఎస్ఏ సంస్థ స్మారక చిహ్నాన్ని పడిగెల రాజేశ్వర్ రావుకు అందజేసింది.రాజకీయ రంగంలో , వార్తా పత్రిక సంస్థలో అందించిన సేవలకుగాను రావు గారికి జ్ఞాపికను అందించారు . అతని పనితీరుకు, అతని నిబద్ధతకు అతని సహచరులు, అధికారులు అభినందనలు అందించారు. 70 రోజుల ఆస్ట్రేలియా పర్యటనలో భాగంగా వారి



అనుభవాలను , తెలుగు ఔన్నత్యాన్ని వారికి వివరించారు. ఆస్ట్రేలియాలో తెలుగు భాష మాట్లాడడం చాలా గౌరవంగా భావిస్తున్నామని తెలియచేశారు.అతని అంకితమైన సేవ మరియు రచనలను జ్ఞాపకార్థం, %ఋూ% సంస్థ వద్ద జరిగిన ఒక కార్యక్రమంలో %వీతీ% రావుకు ఒక మెమెంటోను సమర్పించారు.%ఋూ% కుటుంబంలో అంతర్భాగమైన మిస్టర్ రావు, తన సహచరులు మరియు తోటివారి గౌరవం మరియు ప్రశంసలను సంపాదించాడు. అతని అలసిపోని ప్రయత్నాలు మరియు శ్రేష్ఠతకు, నిబద్ధత, విజయానికి కీలకపాత్ర పోషించాయి.మెమెంటో ప్రెజెంటేషన్‌కు ప్రముఖులు హాజరయ్యారు, వారు మిస్టర్ రావు సాధించిన విజయాలను ప్రశంసించారు. మరియు అతని భవిష్యత్ ప్రయత్నాలకు అతనికి అన్ని శుభాకాంక్షలు తెలిపారు.మిస్టర్ రావు భారతదేశానికి తిరిగి వెళ్ళేటప్పుడు,%ఋూ% కుటుంబ సభ్యులు అయిన అధ్యక్షులు గౌ.విజయ్ కుమార్, అంజిరెడ్డి, వెంకటేశ్వర్లు, రాజగోపాల్, వాసుదేవ రావు, అశోక్ కుమార్, సుబ్రహ్మణ్యం నాయుడు ,బచ్చు రమేష్ గారు అతని సేవ పట్ల దాని హృదయపూర్వక కృతజ్ఞత మరియు ప్రశంసలను విస్తరించింది మరియు అతనికి నిరంతర విజయం ఆనందాన్ని కోరుకుంటుంది.

## పల్లె ప్రకృతి వనంలో చెట్లు నరికిన వ్యక్తిపై కేసు నమోదు

**సూర్య కామారెడ్డి**



కామారెడ్డి జిల్లాగాంధారి మండలం రాంపూర్ గడ్డ గ్రామంలో పల్లె ప్రకృతి వనంలోని మొక్కలను నరికిన వ్యక్తిపై కేసు నమోదు చేసినట్టు ఎస్సై ఆంజనేయులు తెలిపారు. , పల్లె ప్రకృతి వనంలోని కొన్ని రోజుల క్రితం దాదాపు 30 చెట్లు కొట్టి వేసి నాశనం అయ్యి ఉండగా, విచారణ చేపట్టిన అధికారులు, అదే గ్రామానికి చెందిన పిట్ల రామయ్య అనే వ్యక్తి చెట్లను నరికి వేసినట్లుగా నిర్దారణ కావటంతో, శుక్రవారం రాం పూర్ గడ్డ గ్రామపంచాయతీ సెక్రెటరీ అయిన స్వరూప ఇచ్చిన ఫిర్యాదు మేరకు గాంధారి పోలీస్ స్టేషన్ నందు కేసు నమోదు చేసినట్లు ఆయన తెలిపారు.

## రాబోయే స్థానిక సంస్థల్లో బీజేపీ సత్తా చాటాలి

**- ప్రభుత్వం ఎప్పుడు ఎన్నికలు పెట్టినా ప్రతి కార్యకర్త సిద్ధంగా ఉండాలి**

**- కామారెడ్డి శాసన సభ్యులు కాటిపల్లి వెంకట రమణ రెడ్డి**

**సూర్య కామారెడ్డి టౌన్**



భారతీయ జనతా పార్టీ కామారెడ్డి జిల్లా అధ్యక్షులుగా నూతనంగా నియమించబడిన నీలం చిన్న రాజులు ప్రమాణ స్వీకార కార్యక్రమం ఈ బీజేపీ జిల్లా కార్యాలయంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఉదయం 11.44 నిమిషాలకు బీజేపీ మాజీ అధ్యక్షురాలు అరుణా తార నుండి నీలం చిన్న రాజులు జిల్లా అధ్యక్ష బాధ్యతను స్వీకరించడం జరిగింది. అనంతరం జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో నూతన అధ్యక్షులుగా ప్రమాణ స్వీకారం చేయటం జరిగింది. సందర్భంగా ముఖ్య అతిథిగా విచ్చేసిన కామారెడ్డి శాసన సభ్యులు కాటిపల్లి వెంకట రమణ రెడ్డి మాట్లాడుతూ రాబోయే స్థానిక సంస్థల్లో బీజేపీ సత్తా చాటాలనీ, వార్డు సభ్యులు మొదలుకొని సర్పంచ్, %వీుజ,,గాుజ% , కౌన్సిలర్ ఇలా అన్ని స్థానాల్లో బీజేపీ అభ్యర్థులు గెలిచేల ఇప్పటి నుండే పని చేయాలనీ అన్నారు. ప్రభుత్వం ఎప్పుడు ఎన్నికలు పెట్టినా ప్రతి కార్యకర్త సిద్ధంగా ఉండాలనీ పిలుపునిచ్చారు. పార్టీ లో పని చేసిన ప్రతి ఒక్కరికీ ప్రాధాన్యత ఉంటుందనీ అన్నారు. ప్రతి బీజేపీ కార్యకర్త అయితే పోటీ చేయాలి లేకపోతే పోటీ చేసిన కార్యకర్త కోసం పని చేయాలని అన్నారు. జిల్లా వ్యాప్తంగా పార్టీ విస్తరించి అంతట గెలిచి రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో నాలుగు అసెంబ్లీ లు బీజేపీ గెలిచేలా ఇప్పటి నుండే ప్రణాళిక సిద్ధం చేయాలనీ అన్నారు.

## బాధిత కుటుంబానికి అండగా ఉంటా

**- అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్**

**సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి**



కోటగల్లీ మార్కెండేయ గుడి పక్కా వీధిలో మధిర ప్రసాద్ సుమలత నివసిస్తున్న ఇండ్లు ఉదయం 10:30 నిముషాల సమయంలో ఇంట్లో వెలిగించిన ద్వీపం కారణంగా ప్రమాదవశాత్తు జరిగిన అగ్ని ప్రమాదంలో రెండు ఇండ్లు పూర్తిగా దగ్ధం అయినవి. విషయం తెలుసుకున్న లిఅర్బన్ శాసనసభ్యులు ధన్ పాల్ సూర్యనారాయణ వెంటనే సంఘటన స్థలాన్ని చేరుకొని బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి అండగా ఉంటాం అని దైర్యం చెప్పడం జరిగింది. తన ట్రస్ట్ ధ్వారా స్వంతంగా బాధిత కుటుంబానికి 25వేలు ఆర్థిక సహాయం చేస్తానని హామీ ఇచ్చారు. %=ఞూ%తొ ఫోన్ లో మాట్లాడి బాధితులకు పునరావాస కల్పన,ప్రభుత్వం నుండి రావలిసిన సహాయ సహకారాలు వెంటనే అందించేల చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. కలెక్టర్ తో మాట్లాడి ఇళు ్ళ నిర్మాణానికి ప్రభుత్వం నుండి వచ్చే ఇందిరామ్మ ఇళ్ళు 5 లక్షల ఆర్థిక సహాయం కూడా అందేల చూస్తానని హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు నాగోళ్ళ లక్ష్మీనారాయణ, బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పల్నాటి కార్తీక్, జగన్, ఆనంద్, మఠం పవన్, మున్నా, కిరణ్,తదితరులు పాల్గొన్నారు.

## పిల్లల పోషణ లోపం తగ్గించడంపై శిక్షణ

**సూర్య,లింగంపేట్**



పిల్లల పోషణ లోపంపై వివోఏలకు గ్రామ సంఘ సభ్యులకు శిక్షణ ఇవ్వడం జరిగిందని టిఓటి శిక్షకుడు జగదీష్ పేర్కొన్నారు.శుక్రవారం లింగంపేట్ మండల కేంద్రంలోని ఐకెపి కార్యాలయంలో నిర్డీడీపీర్,యూనిసెఫ్,సేర్ఫ్ సంస్థల ఆధ్వర్యంలో ఏస్,హెచ్,జి మహిళల వారి కుటుంబాల కోసం ప్రత్యక్ష శిక్షణ రూపొందించి శిక్షణ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని వివిధ గ్రామాలలో ఐదేళ్లలోపు పిల్లల్లో పోషక లోపం పెరుగుతుందని దీనివల్ల శరీరక పెరుగుదల, మానసిక వికాసం బలహీన పడుతుందని పేర్కొన్నారు. గర్భధారణ సమయంలో పిల్లల మొదటి రెండు సంవత్సరాల అంటే మొత్తం వెయ్యి రోజుల యొక్క ప్రాధాన్యత ఎంతో కీలకం అన్నారు.ఈ కార్యక్రమంలో ఏపీఎం చామంతుల శ్రీనివాస్,సీసీలు మెహర్,వివోఓలు, ఎంఎస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఛలో ఢల్లీకి తరలిన వికలాంగులు

**సూర్య బోధన్**

కేంద్ర ప్రభుత్వం వికలాంగులకు నెలకు 300 మాత్రమే పెన్షన్ ఇస్తుందని, దాన్ని తిరిగి నెలకు 5000 పెన్షన్ ఇవ్వాలని ప్రతి వికలాంగుడికి అంత్యోదయ రేషన్ కార్డులు 2016 చట్టం ప్రకారం ఇవ్వాలని ప్రతి వికలాంగుడికి ఉపాధి హామీ పథకంలో 200 రోజులు పని దినాలు కల్పించాలని ఎన్‌పిఆర్‌డి వికలాంగుల హక్కుల జాతీయ వేదిక నిజామాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి యేషల గంగాధర్ అన్నారు. ఫిబ్రవరి 7వ తేదీ శుక్రవారం నిజామాబాద్ జిల్లా బోధన్ పట్టణం నుండి ఎన్ పి ఆర్ డి వికలాంగుల హక్కుల జాతీయ వేదిక నిజామాబాద్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో చలో ఢల్లీ కార్యక్రమానికి నాయకులు కార్యకర్తలు తరలివెళ్లారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ పరిధిలో పథకాలలో ఐదు శాతం రిజర్వేషన్ వికలాంగులకు ఇవ్వాలని, వికలాంగులందరికీ కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో నిర్మించుకోవడానికి 5 లక్షల రూపాయలు ఇవ్వాలని, వికలాంగులు చదువుకోవడానికి అన్ని రాష్ట్రాల్లో ప్రత్యేకమైన స్కూల్లు ఏర్పాటు చేయడానికి కేంద్ర ప్రభుత్వం చొరవ చూపాలనే, తదితర సమస్యల పరిష్కారం కోసం చలో ఢల్లీకి వెళ్ళటం జరుగుతుందన్నారు. ఫిబ్రవరి 10వ తారీఖు ఉదయం 10 నుండి సాయంత్రం ఐదు గంటల వరకు మహా ధర్నా జరుగుతుందని, దీనికి దేశవ్యాప్తంగా ఉన్నటువంటి అన్ని రాష్ట్రాల నుండి వికలాంగులు పెద్ద ఎత్తున వస్తున్నారన్నారు. కార్యక్రమంలో బోధన్ పట్టణ ప్రధాన కార్యదర్శి జిల్లా ఉపాధ్యక్షులు గంపల శంకర్, జిల్లా కోశాధికారి రామ్ పటేల్, నాగనాథ్ పటేల్, ఎల్లయ్య, సాయిలు, చింటూ, సాయినాథ్, జగన్ తదితరులు పాల్గొన్నారు.




## అనుమానాస్పద వ్యక్తులకు దేహశుద్ధి

**- తహసిల్దార్ ముందు బైండవర్**

**సూర్య,లింగంపేట్**

అనుమానస్పద జ్యోతిష్యులను లింగంపేట్ తహసిల్దార్ నరేందర్ ముందు శుక్రవారం బైండవర్ చేసినట్లు లింగంపేట్ ఏఎస్ఐ ప్రకాష్ నాయక్ తెలిపారు.వివరాలు ఈ విధంగా ఉన్నాయి లింగంపేట్ మండలంలోని కోమటిపల్లి గ్రామంలో అనుమానస్పదంగా తిరుగుతున్న నలుగురు జ్యోతిష్యులు గ్రామస్తులకు మేము ఇచ్చిన తాయతులు కట్టుకొని,మేము చెప్పిన పూజలు చేయాలి లేదంటే మీ ఇంట్లో యజమాని మరణిస్తాడని భయభ్రాంతులకు గురిచేస్తూ ఇబ్బంది పెట్టడంతో గ్రామస్తులు వారిని పట్టుకొని దేహశుద్ధి చేసి స్థానిక పోలీస్ స్టేషన్లో అప్పగించారు.దాంతో ఎస్ఐ ప్రకాష్ నాయక్ వాళ్ళ వివరాలు తీసుకొని గ్రామస్తులను భయాందోళన గురిచేసిన జ్యోతిష్యులను ఎమ్మార్వో ముందు బైండవర్ చేయించారు.




## వ్యాసుడు భారతాన్ని ప్రజలకు అందించి ఉండవచ్చు, కానీ భీష్ముడే కనుక లేకపోతే భారతమే లేదు!

**- తండ్రి సౌఖ్యం కోసం తన సింహాసనాన్నే త్యాగం చేసిన ధీరుడు భీష్ముడు**

**సూర్య - మోపాల్**

భీష్మునికి తను కోరుకున్న సమయంలో తనువు చాలించగలిగే వరం ఉంది. అందుకే ఆయన మార్గశిర మాసంలో అంపశయ్య మీదకి చేరుకున్నా... ఉత్తరాయణ పుణ్యకాలం వేచి ఉన్నాడు. ఉత్తరాయణం ప్రవేశించిన తరువాత అష్టమి రోజున, తనని ఐక్యం చేసుకోమని ఆ కృష్ణ పరమాత్ముని వేడుకున్నాడు. భీష్ముడు జీవితం యావత్తూ పరిపక్వంగానే గడిచింది. ఇక తన మరణ సమయంలోనూ తన విశిష్టతను చాటుకున్నాడు ఈ కురువృద్ధుడు. తనను చూసే ందుకు అంపశయ్య వద్దకు వచ్చిన ధర్మరాజుకు, రాజనీతిలోని సారాంశమంతా బోధించారు. పాండవులతో పాటుగా ఉన్న కృష్ణుని వేనోళ్ల స్తుతిస్తూ విష్ణు సహస్ర నామాన్ని పలికారు. అలాంటి భీష్ముని కొలుచుకునేందుకు ఆయన నిర్యాణం చెందిన తరువాత వచ్చే ఏకాదశి భీష్మ ఏకాదశిగా జరుపుకొంటున్నాము.



ప్రతి ఏకాదశికి ఉండే నియమాలే భీష్మ ఏకాదశికీ వర్తిస్తాయి. దశమినాటి రాత్రి నుంచి ద్వాదశి ఉదయం వరకూ ఉపవాసం ఉండమనీ, ఏకాదశి రాత్రివేళ జాగరణ చేయమనీ పెద్దలు సూచిస్తారు. దీంతో పాటుగా విష్ణు పూజకు ఈ వేళ విశేష ప్రాధాన్యం ఉంటుంది. భీష్ముడు అందించిన విష్ణుసహస్రనామాలను ఈనాడు జపిస్తే, విశేష ఫలితం దక్కుతుంది. అందుకనే ఈ రోజుని శ్రీ విష్ణు సహస్ర నామ జయంతి అని కూడా పిలుచుకోవడం కద్దు. భగవద్గీతను పఠించేందుకు కూడా ఇది అనువైన రోజని అంటారు. భీష్మ ఏకాదశిని జయ ఏకాదశి అని కూడా పిలుస్తారు. ఈ రోజు మొదలుపెట్టిన ఏ కార్యమైనా విజయవంతం అవుతుందని ఓ నమ్మకం. అందుకనే ఆ పేరు. వీలైతే ఈ రోజున బ్రాహ్మణులకు ఛత్రం, చెప్పులు, జలపాత్ర, వస్త్రాలు దానం చేయమని సూచిస్తు న్నారు. రథసప్తమి నుంచి సూర్యుని తీక్షణత పెరుగుతూ వస్తుంది కాబట్టి, బహుశా ఈ సూచని చేసి ఉంటారు. భీష్మాష్టమి మొదలుకొని భీష్మద్వాదశి వరకూ ఉన్న ఐదు రోజులనూ భీష్మ పంచకం అని పిలుస్తారు. ఈ అయిదు రోజులూ భీష్ముని వ్యక్తిత్వాన్ని తలచుకుంటారు. భీష్ముని జీవితం నుంచి ప్రేరణ పొందేందుకు ఈ అయిదు రోజులనూ కేటాయి ్తారు. మనం తరచూ వినే వ్యక్తిత్వ వికాస తరగతులకు ఏమాత్రం తీసిపోని ఆచారం ఇది. పైగా భీష్మ ఏకాదశినాడు ఉపవాసం ఉంటూ, విష్ణుసహస్రనామాలను జపిస్తూ, భగవద్గీతను పఠిస్తూ, భీష్ముని తల్చుకుంటే సాగే క్రతువుతో మనిషి వ్యక్తిత్వమే సాత్వికంగా మారిపోతుంది.